ప్రజా సంక్షేమానికి అసెంబ్లీలో పోరాడుతా..

అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 17: ప్రజల సంక్షేమానికి అసెంబ్లీలో పోరాడుతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్)ను కేటాయించాలని కోరారు. అధికార పార్టీ ప్రాతినిధ్యం లేని నియోజకవర్గంలో ఇన్‌చార్జి మంత్రుల ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు పనిచేస్తున్న తీరును ఎండగట్టారు. ఎమ్మెల్యేల సూచనలు, సలహాలను తీసుకుంటే అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయవచ్చని అన్నారు. వెంటనే స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను విడుదల చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

అయ్యప్ప పడిపూజ..

జవహర్‌నగర్, డిసెంబర్ 17: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మంగళవారం అయ్యప్ప మహాపడి పూజ నుఘనంగా నిర్వహించారు. పూజలో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్ శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు ఎల్లస్వామి, నర్ర మహేశ్, రాజు, బాలస్వామి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులా..

లగచర్ల బాధితులను బేషరత్‌గా విడుదల చేయాలి.. అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసిన బీఆర్ఎస్ నేతలు

మేడ్చల్, డిసెంబర్ 17 : లగచర్ల బాధితులను కాంగ్రెస్ ప్రభుత్వం బేషరత్‌గా విడుదల చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. భూములు ఇవ్వడానికి నిరాకరించిన లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, ఓట్లేసి గెలిపించిన చేతులకు బేడీలు వేయడం దారుణమన్నారు. ఘోరమైన నేరం చేసినట్టు థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోనే రైతులు, ప్రజా వ్యతిరేక విధానాలతో అభాసుపాలైందన్నారు. అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం లగచర్ల రైతులకు క్షమాపణ చెప్పి, బేషరత్‌గా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, నాయకులు రఘుపతి రెడ్డి, లాయక్ అలీ, ల్లూ, నవీన్ రెడ్డి, శైలేందర్, సందీప్ గౌడ్, మల్లేశ్, రాజు, మల్లారెడ్డి, ప్రతాప్, పాండు, బత్తుల మల్లేశ్, రాజయ్యకుమార్, తుడుం గణేశ్, సంజీవరావు, భాస్కర్ యాదవ్, శ్రీకాంత్, సాయిగౌడ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.



లగచర్ల రైతులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బోడుప్పల్ బీఆర్ఎస్ నేతలు

కేసులను ఉపసంహరించుకోవాలి

బోడుప్పల్ : లగచర్ల రైతుల చేతులకు బేడీలు వేసిన ప్రభుత్వనిరంకుశ వైఖరిని బోడుప్పల్ బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. మంగళవారం పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ ప్రధాన కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. అక్రమ కేసులతో లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకుని , బేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొత్తలక్ష్మీరవిగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు రాంచంద్రారెడ్డి, రవిగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులపై కేసులు ఎత్తి వేయాలి

రామంతాపూర్ : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడం దారుణమని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఉప్పల్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రాగిడి మాట్లాడుతూ.. లగచర్ల రైతులపై కేసులు పెట్టడం , అక్రమంగా జైళ్లలో పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. వెంటనే వారిపై కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా అని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, నాచారం కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, జెర్రిపోతులు ప్రభుదాసు, పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో నిరసన

పీర్జాదిగూడ : లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యం లో బీఆర్ఎస్ శ్రేణులు నలుపు రంగు కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అరాచక, దుర్మార్గపు పాలనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హరిశంకర్ రెడ్డి, మహేశ్, మధుసూదన్‌రెడ్డి, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



బాలకృష్ణానగర్‌లో భూగర్భడ్రైనేజీకి నిధులు మంజూరు విషయాన్ని కాలనీ వాసులకు వివరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, డిసెంబర్ 17 : నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బాలకృష్ణానగర్‌లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి..భూగర్భ డ్రైనేజీ పనుల కోసం రూ.71.40 లక్షలు కేటాయించామని తెలిపారు. మంగళవారం బాలకృష్ణానగర్‌లో ఆయన పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ .. దోమలు, మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నారని.. సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేశానని తెలిపారు. త్వరలో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయన్నారు. కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జహంగీర్, స్వామి, కాలనీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, విజయేందర్‌రెడ్డి, నాగేశ్, రాములు, మల్లేశ్, జాన్ ముల్లర్, శోభన్, గౌస్, నాయకులు సూర శంకర్, చాంద్‌పాష, నరేశ్, బోసాని పవన్‌కుమార్, ప్రశాంత్‌గౌడ్, మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, సాయి, సురేశ్ పాల్గొన్నారు.

శంకర్ సింగ్‌కు సన్మానం

మేడ్చల్, డిసెంబర్ 17 : బెంగళూరులో జరిగిన మసిల్ మేనియా ఇండియా ఫిట్‌నెస్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న మేడ్చల్‌కు చెందిన శంకర్‌సింగ్‌ను మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి, మసిల్ మేనియా ఆసియా పోటీలకు ఎంపికైన శంకర్ సింగ్ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో సైతం ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిట్‌నెస్ శిక్షకుడు పృథ్వీ రాజ్ రెడ్డి, భాజా మోహినొద్దీన్, మహబూబ్ అలీ, యూసుప్, తాజ్, అదీలుద్దీన్, అజహరుద్దీన్, అసదుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు.

రంగనాయక స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 17: స్వయంభుగా వెలసి భక్తులు కోరిన కోరికలు తీర్చుతూ కొంగుబంగారంగా ప్రసిద్ధి గాంచిన శ్రీమన్నారు గోదాదేవి సమేత రంగనాయక స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ధనుర్మాస ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎదులాబాద్ గ్రామంలో స్వయంభుగా వెలసిన ఈ ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జరిగిన పూజల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు, భక్తులు అమ్మవారు, స్వామి వార్లకు వడి బియ్యం, గాజులు, పూలు పండ్లు సమర్పించారు. దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తలలో ఒకరైన రాజు గోపాలా చార్యులు మాట్లాడుతూ.. సూర్యుడు ధనుస్సురాశిలోకి ప్రవేశించినప్పటి నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుందని, ఈ మాసం చాలా ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిగిన మాసం అన్నారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన మాసం కావడం వల్ల ఆయనకు పూజలు చేసిన ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని చెప్పారు.

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ రూరల్, డిసెంబర్ 17: ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన యు. కృష్ణకు రూ. 51వేలు, ఎం.మైసయ్యకు రూ. 36 వేలు, వై.తిరుపతికి రూ.9వేలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంది నిధులు మంజూ రు కాగా .. అందుకు సంబంధించిన చెక్కులను మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో పేదలకు ఈ లబ్ధి చేకూరిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, బీఆర్ఎస్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, గోపాల్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

శామీర్‌పేట, డిసెంబర్ 17 : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలానికి చెందిన భద్రయ్య, వెంకటేశ్‌లు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరు అయిన భద్రయ్యకు రూ.11 వేలు, వెంకటేశ్ రూ. 39వేల చెక్కులను మంగళవారం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి..

జవహర్‌నగర్, డిసెంబర్ 17: జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అదనపు కలెక్టర్ రాధికాగుప్తాకు మేయర్ శాంతి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు మేడ్చల్ -మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రాధికాగుప్తాను మేయర్ ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. అంబేద్కర్‌చౌరస్తా నుంచి ఫైరింగ్‌కట్ట వరకు 100ఫీట్ల రోడ్డు నిర్మించాలని, జనాభాకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులను పెంచాలని, జీహెచ్ఎంసీ పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన రాధికాగుప్తా త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, నాయకుడు కోటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

నాచారంలో జోనల్ కమిషనర్ పర్యటన

రామంతాపూర్, డిసెంబర్ 17 : నాచారం డివిజన్‌లో ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ పర్యటించారు. ఈ సందర్భంగా హెచ్ఎంటీనగర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కమిషనర్‌కు వివరించారు. అలాగే..చెరువుపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరగా.. వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కట్టపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీధి దీపాలకు మరమ్మతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డీసీ జగన్, ఈఈ నాగేందర్, టౌన్‌ప్లానింగ్ కృష్ణమోహన్, టీపీఎస్ రాంచందర్, ఏఈ కీర్తి, నాయకులు ముత్యంరెడ్డి, విఠల్‌యాదవ్ పాల్గొన్నారు.

నాలా కబ్జాకు గురికాకుండా చర్యలు

ఘట్‌కేసర్, డిసెంబర్ 17: పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నాలాలు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ కొండల్‌రెడ్డి అన్నారు. పోచారం నుంచి జోడిమెట్ల వైపు వచ్చే నాలాను అధికారులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇండ్ల నిర్మాణాలు కొనసాగడంతో నాలాలు కుదించుకపోతున్నాయని, దీంతో కిందివైపు వెళ్ళే నీరు నిలిచిపోయి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా నాలాలు కబ్జాకు గురికాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇరిగేషన్ ఏఈ పరమేశ్వర్, స్థానికులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అవగాహన

యాద్గార్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కీసర సీఐ వెంకటయ్య

కీసర, డిసెంబర్ 17: గృహహింస, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా, వరకట్న వేధింపులు, యాసిడ్ దాడులను ఆరికట్టడానికి పోలీసులతో సహకరించాలని కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. కీసర మండలం,యాద్గార్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మై ఛాయిస్ ఫౌండేషన్ సహకారంతో ఇండియా ట్రస్టు సంస్థ సురక్షిత గ్రామంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అత్యాచారాలు, ప్రేమ ప్రలోభాలతో మిస్సింగ్ కేసులు, కిడ్నాప్ కేసులు, గంజాయి ఇతర అలవాట్లకు లోను అవుతున్నారని అన్నారు. అవయక దోపిడి, పోక్సో కేసులు బాగా నమోదు అవుతున్నాయని, యువతులను, మహిళలను వ్యభిచార గృహాల్లోకి అమ్మేస్తున్నారని, అబ్బాయిలను కర్మాగారాలు, బాలకార్మికులుగా మారుస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండటానికే అవగాహన కల్పిస్తున్నామన్నారు.

చర్లపల్లి భారత్ గ్యాస్ కంపెనీ వద్ద కార్మికుల ధర్నా..

కాప్రా, డిసెంబర్ 17: భారత్ గ్యాస్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులను అకారణంగా తొలగించి బిహార్ నుంచి తీసుకువచ్చిన కార్మికులతో పనులు చేయిస్తున్నారని ఆరోపిస్తూ చర్లపల్లి పారిశ్రామికవాడలోని భారత్ గ్యాస్ కంపెనీ కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. శాంతియుతంగా ధర్నా, నిరసన చేపడ్తున్న కార్మికులను పోలీసులు చెదరగొట్టడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోస్ కార్మికులను ఎటువంటి కారణం లేకుండా అన్యాయంగా తొలగించారని, యాజమాన్యం వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శంకర్‌రావు, నారా నరసింహ, కార్మికులు బాబు, కడప శీను, నాగేశ్, అశోక్, శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

శామీర్‌పేట, డిసెంబర్ 17 : జిల్లా స్థాయి బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టీబీఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్ కోరారు. బుధవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు కూకట్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల బాధ్యులుగా ఉన్న బయోటిస్ మిత్రులందరూ టెస్ట్ సమయానికి విద్యార్థులు హాజరు అయ్యే విధంగా కృషి చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే

శామీర్‌పేట, డిసెంబర్ 17 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో మమతాభాయి కోరారు. తుర్కపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం అధికారులు నిర్వహించారు. సర్వేను పరిశీలించిన ఎంపీడీవో సర్వే పారద ర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, కారోబార్ వెంకట్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ

శామీర్‌పేట : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శామీర్‌పేట మండలంలోని 7 గ్రామ పంచాయతీలకు రాబోవు ఎన్నికల కోసం వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని మంగళవారం ఎంపీడీవో మమతా భాయి తెలిపారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో జాబితాను ప్రచురించడం జరిగిందని తెలిపారు. ఎంపీవో వినూత్న పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ డే..

నేరేడ్‌మెట్, డిసెంబర్ 17 : సెంట్రల్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫోరం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ మధుసూదన్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఫోరం అధ్యక్షుడు రామారావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 60మంది పెన్షనర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..సమష్టి కృషితో పెన్షనర్ల సమస్యలు పరిష్కరించుకుందామని తెలిపారు. అనంతరం పెన్షనర్స్ డే సందర్భంగా 80 సంవత్సరాలు నిండిన పెన్షనర్లను సన్మానించారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 17 : సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్ డిమాండ్ చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న ధర్నాకు మంగళవారం తపస్ సంఘం ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ..సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయపరమైనవని, వారివేమి గొంతెమ్మ కోరికలు కాదని గతంలో ముఖ్యమంత్రి అన్నారని, తాము అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ అనే పదం లేకుండా ఉద్యోగులను క్రమబద్ధీకరించి టైం పేస్కేలు ప్రకటిస్తానని మాటిచ్చారని అన్నారు. ఆ మాటప్రకారం వారి డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న ధర్నాలో మాట్లాడుతున్న తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్

బీసీ హాస్టల్స్‌లో సౌకర్యాలు కల్పించడంలో
కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

కీసర, డిసెంబర్ 17: బాలికల హాస్టల్స్‌లో సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ, బీజేపీ సీనియర్ నేత ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. కీసర మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలికల హాస్టల్‌లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినులను ఎలుకలు కరవడంతో వారిని పరామర్శించడానికి బీజేపీ నేతలు వచ్చి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బీసీ హాస్టల్స్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పిల్లలను ఎలుకలు కరిస్తే పాఠశాల ఉపాధ్యాయులు గుట్టుచప్పుడు కాకుండా ఆ విషయాన్ని కప్పి పెట్టి సర్కార్ దవాఖానలో వైద్యం చేయించడం జరిగిందన్నారు. హాస్టల్స్ వద్ద పరిశుభ్రతను పాటిస్తే ఇలాంటి తిప్పలు రావని, హాస్టల్ పరిశుభ్రంగా ఉంటే ఎలుకలు ఎందుకు వస్తాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రులు, ఐఏఎస్ అధికారులు ఒక్కరోజు పర్యటన చేసిన మరుసటి రోజే ఎలుకలు విద్యార్థుల మీద స్వైరవిహారం చేయడం దారుణంగా ఉందన్నారు. హాస్టల్స్ వద్ద ఆందోళన కు ఎలాంటి పర్మిషన్ లేదని పోలీసులు ఆందోళనను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్17 : నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో రూ.12 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, కౌన్సిలర్ సుమిత్ర, నాయకులు సురేశ్, అధికారులు, కాలనీ వాసులు , తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకోటకు డిగ్రీ విద్యార్థిని

విద్యార్థిని కళ్యాణిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ బండి రాజు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 17 : ఢిల్లీలోని ఎర్రకోటలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎంఆర్ కళ్యాణి ఎంపికైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో తేనీటి విందులో పాల్గొనే అరుదైన అవకాశం దక్కింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బండి రాజు.. విద్యార్థిని కల్యాణిని ప్రశంసించారు. విద్యార్థి దశలోనే ప్రధానమంత్రిని కలిసే అవకాశం దక్కించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. హరిత, డా. జగన్, డా. ప్రదీప్ల కృషిని కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

బోడుప్పల్, డిసెంబర్17: మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నగర పరిధిలోని 21వ డివిజన్ బాలాజీహిల్స్ కాలనీలో రూ.10లక్షల నిధులతో నిర్మించనున్న పార్కు ప్రహరీ పనులకు స్థానిక కార్పొరేటర్ సుమన్‌నాయక్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ప్రవంతికిశోర్‌గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

శామీర్‌పేట, డిసెంబర్ 17 : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మల నర్సింహా, గీత పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీజీ సాయిలుగౌడ్ అన్నారు. మహాసభలను పురస్కరించుకుని మంగళవారం బాబాగూడ, జగ్గంగూడ, కేశవరం, పొన్నాల్ గ్రామంలో రైతులను కలసి సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 19న శామీర్‌పేట మినీ స్టేడియంలో ఏఐకేఎస్ఎస్ అనుబంధ సంస్థగా పని చేస్తున్న రైతు సంఘం జిల్లా 3వ మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమం